7953

Register Number | | | | | |

# Language — TELUGU

Time Allowed : 2 $\frac{1}{2}$ Hours ]    [ Maximum Marks : 100

I. ఈ క్రింది వానిలో ఒకదానిని గూర్చి తెలుగులో వ్రాయుము : 15

a) కాశీ పట్టణ విశిష్టత

b) పారిజాతాపహరణం

c) కొమర్రాజు లక్ష్మణరావు - భాషా సేవ

d) ఆధునిక భాష

II. ఈ క్రింది పద్యమును పాదభంగము లేక వ్రాసి, దానికి ప్రతిపదార్థమును వ్రాయుము : 10

a) సురలోకాభి ......................... .

లేదా

b) తేలిక గడ్డి పోచలను ......................... .

లేదా

c) నావిని సత్యభామ ......................... .

III. ఈ క్రింది వానిలో ఏవేని *రెండింటికి* సంగ్రహమైన జవాబులిమ్ము : $2 \times 5 = 10$

a) శివధనువు ఎలా వుంది ? శివధనువు ఎలా విరిగింది ?

b) అగస్త్యుడు తనకు ఏవి కన్నులకు కట్టినట్లు కనబడుచున్నవని వ్యాసునితో పల్కెను ?

c) మల్లయ్యశాస్త్రి, రామకృష్ణశాస్త్రి నెలా అభినందించాడు ?

d) స్నేహితుని అమ్మాయి పాట కచేరీని గురించి వ్రాయండి.

[ Turn over

IV. a) ఈ క్రింది వానిలో అయిదింటికి సంధి చేసి, సంధి పేర్లు వ్రాయుము : $5 \times 1 = 5$

1) చిచ్చు + పోర
2) శేష + అద్రి
3) తీర + ఉత్సంగము
4) పాదంబులు + ఔదల
5) ఖిన్నులు + ఐ
6) నీ + అలఘు
7) నీమైన్ + కల
8) కాగితము + గుండెలు

b) ఈ క్రింది వానిలో మూడింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసముల పేర్లు వ్రాయుము: $3 \times 1 = 3$

1) సితగుణంబులు
2) హైదరాబాదు నగరం
3) కీర్తికాయం
4) నలువంకలు
5) పూర్వజన్మం
6) అమితశౌర్యుడు

c) ఈ క్రింది వానిలో మూడింటికి ప్రకృతి, వికృతులు వ్రాయుము : $3 \times 1 = 3$

1) గర్వము
2) రత్నము
3) సంతోషము
4) స్వామి
5) ఆజ్ఞ
6) రాత్రి

d) ఈ క్రింది అలంకారములకు లక్షణములను వ్రాయుము : $2 \times 2 = 4$

1) ఉపమాలంకారము
2) రూపకాలంకారము

V. ఈ క్రింది వానిలో రెండింటికి తెలుగున కాని, ఆంగ్లమున కాని సందర్భపూర్వక వివరణ వ్రాయుము : $2 \times 4 = 8$

a) దీని నా యెదుట బొగడితి పలుమారు భూపాల

b) నీ కెట్లు బుద్ధిపుట్టె

c) ఎక్కడ పాదాలకు మట్టి అవుతుందోనని ఎత్తి, ఎత్తి వేస్తున్నాడు.

d) వక్తృత్వం వల్ల నాయకత్వం సిద్ధించదు.

VI. ఈ క్రింది వానిలో ఏదేని ఒకదానిని గూర్చి వ్యాసము వ్రాయుము : 1 × 10 = 10

a) గ్రంథాలయములు

b) జాతీయ నాయకుడు

c) వయోజన విద్య

d) ఆకాశవాణి

VII. ఈ క్రింది గద్య భాగమునకు ఆంగ్లానువాదము చేయుము : 10

ఆంజనేయుడు ఉదయించుచున్న సూర్యుని ఎఱ్ఱని పండని భ్రమించి మ్రింగబోయెను. సూర్యుడు ఆంజనేయుడు లోకోపకారియని తలచి తనవాడియైన కిరణములను తగ్గించుకొనెను. ఆ సమయమును జూచి రాహువు సూర్యుని పట్టు కొనబోయెను. అప్పుడు ఆంజనేయుడు రాహువును జూచి, నల్లని పండుగా భ్రమించి మ్రింగబోయెను. రాహువు పరువెత్తి ఇంద్రునకు విన్నవించెను. ఇంద్రుడు ఐరావతముపై వచ్చెను. ఆంజనేయుడు ఐరావతమును జూచి తెల్లని పండని భ్రమించి మ్రింగబోయెను. ఐరావతము బెదురుకొనగా ఇంద్రుడు క్రింద పడబోయి తెప్పరిల్లుకొని తన వజ్రాయుధమును ఆంజనేయుని పైకి విసరెను. అది దౌడకు తగిలి ఆంజనేయుడు మూర్ఛిల్లెను.

VIII. ఆంధ్రీకరింపుము : 15

Pingali Venkaiah who is one of the popular Telugu personality did not like hoisting the Britisher's flag in Congress Committee. He had a thought that there should be a separate national flag for our country. He released a book contained thirty different models of flags. He showed the above book to many of our patriots. In this regard he has taken Gandhiji's advice and made some alterations. They concluded a tricolour flag with spinning wheel at the centre of the flag. In 1947 the Indian Constitution accepted Pingali Venkaiah's model flag as National flag. After independence some leaders had a thought of replacing of Ashoka Chakra in the place of spinning wheel. Ashoka Chakra is a 'Dharmachakra'. This Chakra was introduced to maintain Dharma. By this noble thought our Pingali Venkaiah is attached to all the hearts of Indians.

IX. ( ***N.B.*** : For the following letter-writing question, sign yourself as '*X*'. Do not write your Name, Register Number or own Address in your letter. Otherwise the answer paper will not be valued. )

నీవు చేసిన విహార యాత్రను గూర్చి నీ మిత్రునకు / మిత్రురాలికి ఒక లేఖ వ్రాయుము. 7